క్లుప్తంగా...

మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు



కీసర: మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకొని శనివారం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్, అన్నంరాజు సుమిత్రసురేష్ తదిత రులు నగరంలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

బీజేపీ నాయకుల సంబరాలు



ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకురాలు

మేడ్చల్: చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజ ర్వేషన్ కల్పిస్తూ కేంద్రం తీసుకొచ్చిన మహిళా బిల్లుపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు మేడ్చల్‌లో సంబురాలు జరుపుకున్నారు. ప్రధాని నరేంద్రమోదీ చిత్రప టానికి పాలతో అభిషేకం చేసి తమ ఆనం దాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయ కురాళ్లు హేమలతారెడ్డి, పద్మాక్షి, భాగ్యశ్రీ, సుజాత అరుణ తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్లకు లీకేజీలు లేకుండా చూడాలి



పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ సురేందర్‌ముదిరాజ్

మేడ్చల్: మిషన్ భగీరథలో గౌడవెల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌లో తరచూ లీకేజీలు ఏర్పడుతున్నాయని, అధికారులు లీకేజీలు లేకుండా చూడాలని గ్రామ సర్పంచ్ సురేందర్‌ముదిరాజ్ అన్నారు. గ్రామంలో లీకేజీ పనుల మరమ్మతులను ఆయన పరిశీ లించారు. గ్రామంలో పైప్‌లైన్‌కు తరచూ లీకే జీలు ఏర్పడుతున్నాయని, శాశ్వతంగా మర మ్మతులు చేసి సమస్య పునరావృతం కాకుండా చూడాలని ఆయన అన్నారు.

అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదు



అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఘట్‌కేసర్: అవుషాపూర్ సర్వే నంబర్–349లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ప్రహరీని రెవెన్యూ అధికారులు శనివారం కూలి ్చవేయించారు. అవుషాపూర్‌లో 28 గుంటల సర్కారు భూమి అన్యాక్రాంతం అవుతోందని నాలుగు రోజుల క్రితం ఆ గ్రామ పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక తహసీల్దార్ కృష్ణ ఆదేశం మేరకు ఆర్ఐ పద్మాచారి అక్రమార్కులు నిర్మించిన ప్రహరీ కూల్చివేయించారు. ఈ సందర్భంగా తహసీ ల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలోని నిర్మా ణాలను చేపట్టిన వారు ఎంతటి వారైనా ఉపేక్షిం చేది లేదని హెచ్చరించారు.

వైద్య శిబిరానికి స్పందన

అల్వాల్: లయన్స్ క్లబ్ ఆఫ్ అల్వాల్ శాఖ ఆధ్వ ర్యంలో శనివారం అల్వాల్ బాలాజీ ఆలయ ఆవరణలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వ హించిన వైద్య శిబిరంలో జనరల్, దంత పరీక్షల తోపాటు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి అద్దాల కూడా అందజేస్తామని తెలిపారు.

కారు ఢీకొని ముగ్గురికి గాయాలు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ వారాంతపు సంతలో ఓ కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు మహిళలకు గాయాలైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం ఎదులాబాద్ రోడ్డులో శుక్రవారం రాత్రి జరిగే సంతలో ఓ కారు వేగంతో మహిళల పైకి దుసుకొచ్చింది. దీంతో శోభ, భాగ్యమ్మకు సాధారణ గాయాలు కాగా వారిని వైద్యం కోసం స్థానిక ఆస్పత్రికి, తీవ్రంగా గాయాలైన భాగ్యమ్మను గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రబలుతున్న వ్యాధులు

జిల్లాలో పెద్దఎత్తున ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో దోమల స్వైరవిహారంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. జిల్లాలో సుమారు 40 లక్షల జనాభా ఉండగా, మల్కాజిగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రితో పాటు మూడు ఏరియా ఆస్పత్రులు, 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 28 యూపీహెచ్‌సీలు, 103 బస్తీ దవాఖానాలకు నిత్యం జ్వర లక్షణాలతో వైద్య సేవల కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. జిల్లాలో డెంగీ కేసులు 305 నమోదయ్యాయి. పలు ఆస్పత్రుల్లో రోగుల కోసం ప్రత్యేక పడకలను ఏర్పాటు చేశారు. –సాక్షి, మేడ్చల్ జిల్లా

- దోమల స్వైరవిహారంతో వ్యాధుల వ్యాప్తి
- జ్వర లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న ప్రజలు
- మేడ్చల్ జిల్లాలో 305 డెంగీ కేసుల నమోదు
- ఆయా ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ చర్యలు



డెంగీ కేసులు ఎక్కువగా నమోదు

జిల్లాలో గ్రామీణ ప్రాంతాలతో పోల్చుకుంటే, పట్టణ ప్రాంతంలోనే డెంగీ కేసులు ఎక్కువగా నమోదవు తున్నాయి. మురికివాడలు, పారిశ్రామిక ప్రాంతాలైన బాలానగర్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట, సూరారం కాలనీ, గుండ్లపోచంపల్లి, కూకట్‌పల్లిలోని ఎల్లమ్మబండ, ఉప్పల్, బోడుప్పల్, పీర్జాదిగూడ, నారపల్లి, జవహర్‌నగర్, చర్లపల్లి పారిశ్రామిక వాడలు, మల్కాజిగిరిలోని కొన్ని ప్రాంతాల్లో డెంగీ కేసులు ఎక్కువగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో చిన్నా, పెద్ద పరిశ్రమలతో పాటు ఉపాధి మెండుగా ఉండటంతో వలస వచ్చిన ప్రజలు కూడా అధికంగా నివస్తున్నారు.

వ్యాధులు ప్రబలడానికి..

జిల్లాలో మూసీ పరివాహక ప్రాంతం ఉండటంతో పాటు కూకట్‌పల్లి, మల్కాజిగిరి, ఉప్పల్, కుత్బు ల్లాపూర్ మున్సిపల్ సర్కిళ్లలో బస్తీలతో పాటు బోడుప్పల్, పీర్జాదిగూడ, మేడ్చల్ మున్సిపల్ పట్ట ణాల్లో పేరుకుపోతున్న చెత్తాచెదారంతో దోమలు స్వైర్వవిహారం చేస్తున్నాయి. దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాలతో పొగ వెదజల్లక పోవడంతో ప్రజలు రోగాలకు గురవుతున్నారు. ఈ బస్తీల్లో అభివృ ద్ధి పర్యవేక్షణ కమిషనర్లదే అయినప్పటికీ.. పట్టించుకో వడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రైవేటు ప్లాట్లలో పెరిగిన చెట్లు, ముళ్ల పొదల్లో వ్యర్థాలు చేరినప్పటికీ పట్టించుకోకపోవడంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. చెరువులన్నీ మురుగు కూపాలుగా మారడంతో.. దోమలకు ఆవాసాలుగా మారాయి.

స్థానిక సంస్థల పాత్ర..

పురపాలికలు, పంచాయతీ సిబ్బంది వ్యాధుల నివా రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి ఉంది. డెంగీ, మలేరియా జ్వరాలు ప్రబలినప్పుడు మాత్రమే రసాయనాలు పిచికారీ చేస్తున్నారు. నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్, దోమల నివారణకు గంబూసియా చేపలను వదలాల్సి ఉంది. గ్రామాల్లో నీటి కుం టలు, ఇక పరిసరాల్లో నీరు నిల్వకుండా ప్రతి శుక్ర వారం డ్రైడే నిర్వహించాలి. నీటి ట్యాంకులను క్లోరి నేషన్ చేయాలి. గ్రామాల్లో చెత్త తరలింపు, దోమల లార్వాలు వృద్ధి చెందకుండా నియంత్రించాలి.

వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు

వైద్య ఆరోగ్యశాఖలో కీటక జనిత వ్యాధుల నివార ణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. మలే రియా, డెంగీ తదితర వ్యాధుల నివారణకు గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపడుతున్నారు. వ్యాధులు ప్రబలిన ప్రదేశాల్లో ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా చికిత్స అందిస్తూనే ఇంటింటి సర్వే చేసి బాధితులను గుర్తిస్తున్నారు. అన్ని ఆస్పత్రుల్లో మందులు, వ్యాధుల నివారణకు టీహబ్ ద్వారా రక్త నమూనాలు సేకరిస్తున్నారు. ఫలితాలు రాగానే వైద్య సేవలు అందిస్తున్నారు.

ప్రజలు మేల్కోవాల్సిందే..

వ్యాధుల నివారణకు అధికార యంత్రాంగంతో పాటు ప్రజలు బాధ్యతతో వ్యవహరిస్తేనే నివారణ సాధ్యమవుతుంది. బహిరంగ ప్రదేశాల్లో పుర, వైద్య అధికారులు దోమల నివారణకు చర్యలు చేపట్టినా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చర్యలు చేపట్టా లి. ఇంట్లో లేదా పరిసరాల్లో వారం రోజులు మించి నీరు నిల్వ ఉండకుండా చూడాలి. టైర్లు, కొబ్బరి బొండాలు, ఖాళీ డబ్బాలు, పాత కూలర్లు, ఇతర వస్తువులు ఇంటి ఆవరణలో ఉంటే వర్షపు నీరు నిల్వకుండా చూడాలి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలకు ప్రత్యేక చర్యలు

జ్వరాల నివారణకు జిల్లాలో అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే చేపడుతున్నాం. జ్వర పీడి తులకు రక్తపరీక్షలు, చికిత్స నిమిత్తం అన్ని మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబా టులో ఉన్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జ్వర పీడితులకు ప్రత్యేక వార్డులున్నాయి. అన్ని ప్రాథమిక ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నాం. గ్రామాల్లో వ్యాధులు ప్రబల కుండా అవగాహనతో పాటు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం.

– డాక్టరు పుట్ల శ్రీనివాస్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖధికారి

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలు భేష్



అవార్డు గ్రహీతలతో కలెక్టర్ అమయ్‌కుమార్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, సీఈఓ నీలిమా

మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్

ఘట్‌కేసర్: ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలు భేష్ అని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ అన్నారు. వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ(ఏయూ)లో శనివారం నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ డే వేడుకలు, ఎన్‌ఎస్‌ఎస్ అవార్డుల ప్రదానోత్సవానికి అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తప్పనిస రిగా ఓటును వినియోగించుకోవాలని, ఓటర్లలో చైతన్యం నింపాలన్నారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ దత్తత గ్రామాలైన అవుషాపూర్, చౌదరిగూడ, కొర్రె ముల్‌లోని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు అం దజేశారు. కార్యక్రమంలో ఏయూ సీఈఓ నీలిమా, ఎన్‌ఎస్‌ఎస్ సెల్ కో ఆర్డినేటర్ మల్లేశ్, డీన్‌లు విజ య్‌కుమార్, వసుధ, మురారెడ్డి, శ్రీనివాస్‌రావు తది తరులు పాల్గొన్నారు.

బాలికలకు చదువు ఎంతో ముఖ్యం



కీసర: పోషణ మాసోత్సవాల్లో భాగంగా దమ్మాయి గూడ మున్సిపాలిటీ అహ్మద్‌గూడలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం జిల్లా మహిళా సాధికారత బృ ందం ఆధ్వర్యంలో నిర్వహించిన భేటీ బచావో– భేటీ పడావో కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ప్రియాంక, వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖభాస్క ర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ ప్రియాంక మాట్లాడుతూ బాలిక లను చదివిస్తే మహిళాసాధికారత సాధ్యమవుతుం దన్నారు. కార్యక్రమంలో డీపీఓ ఉదయశ్రీ, వాసవి, సవిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్ వాడీ టీచర్ అనంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కుట్టు మిషన్లు

ఘట్‌కేసర్: కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ అన్నారు. కొర్రెముల్‌లో నేషనల్ అకా డమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 30 మంది మహిళలకు శనివారం కుట్టు మిషన్లు అంద జేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందజేస్తుందన్నారు. ఎన్‌పీసీ ఏడీ అంజయ్య, కో ఆర్డినేటర్ జంగయ్య, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



కొర్రెముల్‌లో కుట్టు మిషన్లు అందజేస్తున్న సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, ఏడీ అంజయ్య

అట్టడుగు ప్రజలకు న్యాయం

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్



మాట్లాడుతున్న సీనియర్ జడ్జ్ కిరణ్‌కుమార్

ఘట్‌కేసర్: అట్టడుగు ప్రజలకు న్యాయం అందజే స్తామని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డి.కిరణ్‌కుమార్ అన్నారు. మేడ్చల్ జిల్లా న్యాయసేవా సదన్ ఆధ్వ ర్యంలో కొర్రెముల్ గ్రామంలో శనివారం న్యాయ అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థల్లో న్యాయం లభించని పక్షంలో ఉచితంగా న్యాయసలహాలు అం దజేస్తామన్నారు. వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలు, లోక్ అదాలత్‌లో న్యాయ జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటే శ్‌గౌడ్, ఉప సర్పంచ్ రాజుముదిరాజు, జిల్లా అడిష నల్ సీనియర్ సివిల్ జడ్జ్–1 జడ్జ్, విక్రంగౌడ్, జిల్లా అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్–2 మహేశ్, కీర్తిరెడ్డి, పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

రేపు మేడ్చల్ ప్రజావాణి రద్దు

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 25న(సోమవారం) తాత్కాలికంగా రద్దు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజున జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రజావాణి రద్దు విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

క్రీడలతో జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు

చైర్ పర్సన్ పావనీజంగయ్య

ఘట్‌కేసర్: క్రీడలతో జాతీయ, అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుందని చైర్ పర్సన్ పావనీజంగయ్య అన్నారు. పట్టణంలోని గురుకుల్ క్రీడా మైదానంలో 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల ముగింపు వేడుకలకు స్థానిక సీఐ మహేందర్‌రెడ్డితో శనివారం పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే చైర్ పర్సన్ సొంత డబ్బుతో విజేతలకు బహుమతులు, భోజన ఏర్పాట్లు చేసి టోర్నీ నిర్వాహణకు సహకరించారు. అండర్–14, 17 బాలుర విభాగంలో కీసర జోన్ క్రీడాకారులు, అండ ర్–14 బాలికల విభాగంలో ఘట్‌కేసర్ జోన్, అండ ర్–17 బాలికల విభాగంలో విజేతలుగా కుత్బుల్లా పూర్ జోన్ క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల కార్యదర్శి వినోద్‌కు మార్, జంగయ్యయాదవ్, కౌన్సిలర్లు శశికళ, మల్లేశ్, రవీందర్, జోన్ కార్యదర్శి శ్రీరాములు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, శివ, మల్లే శ్‌ముదిరాజ్, కవిత, జ్యోతి, మదన్‌మోహన్‌రెడ్డి, యాదలక్ష్మీ, లక్ష్మీ, అనిత పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య

రైతులకు ఉపాధి హామీ సబ్సిడీ రుణాలు



పండ్ల తోటలపై అవగాహన కల్పిస్తున్న అధికారి రేణుక

ఘట్‌కేసర్: ఉపాధి హామీ సబ్సిడీ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా హార్టిక ల్చర్ అధికారి రేణుక అన్నారు. అవుషాపూర్ పం చాయతీ కార్యాలయంలో సర్పంచ్ కావేరిమశ్చేంద ర్‌రెడ్డి అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగం గా పండ్ల తోటల పెంపకంపై రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్సిడీ రుణాలను రైతులు సద్విని యోగం చేసుకొని పండ్ల తోటలు పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి సునీత, టీఏలు అర్పిత, లింగం, రైతులు మశ్చేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాలనర్సింహ, మల్లేశ్, సాయి పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా

ఉప్పల్: డివిజన్‌లో అన్ని ప్రాంతాలకు నీరు అందిం చేలా కృషి చేస్తున్నట్లు చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శనివారం మల్లికార్జున నగర్ రోడ్ నంబర్–3లో జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. త్వరితగతిన నీటి పైపులైన్ పనులను పూర్తి చేసి రోడ్లను పునరుద్ధ రించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో డీఈ నిఖిల్‌రెడ్డి, జలమండలి అధికారి రజినీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు షురూ..



విద్యుత్ స్తంభాల పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్

కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో అవసరమైన చోట కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో పాటు, త్రీఫేజ్ విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతాగౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో హెచ్‌ఎండీఏ మంజూరు చేసిన సుమారు రూ.7 లక్షల నిధులతో చేపట్టిన అదనపు విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి ఆశీస్సు లతో మున్సిపల్ పరిధిలో నెలకొన్న వివిధ సమస్య లను పరిష్కరించేందుకు కృషిచేయడం జరుగు తుందన్నారు. కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్ మోర మౌనిక, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, బీఆర్‌ఎస్ నేతలు వసుపతి శ్రీకాంత్‌గౌడ్, మోర నరహరిరెడ్డి, రామారం కార్తీక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

బోడుప్పల్: దశలవారీగా మౌలిక వసతుల కల్ప నకు కృషి చేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. రాజలింగం కాలనీలో రూ.7.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా అన్ని డివిజన్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా తాగునీరు, రోడ్లు, అం డర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్ ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమం లో కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మగౌడ్, బొమ్మక్ కళ్యా ణ్‌కుమార్, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, కాలనీవా సులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సంస్కృతి టౌన్‌షిప్ కమిటీ



మాట్లాడుతున్న బాధితులు

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బాధితులు, కాలనీవాసులు వెంకట్, కిరణ్‌కుమార్, ఉమ, యాదగిరి, రవి శంకర్ ఆరో పించారు. టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ కమిటీతో తాము ఎదు ర్కొంటున్న సమస్యలను శనివారం వివరించారు. టౌన్‌షిప్‌లోని ఫ్లాట్లలోకి అద్దెకు చేరినా, ఫ్లాటు ఖాళీ చేసిన కిరాయిదారుల నుంచి రూ.2 వేలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. డబ్బు చెల్లించక పోతే సామాను పోనివ్వకుండా గేటు వద్ద సెక్యూరి టీతో అడ్డుకుంటున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలను అతిక్రమించి కమిటీ సభ్యులు ఫ్లాట్ల దందా చేస్తున్నారన్నారు. రూ.లక్షల మెయింటెనెన్స్ బకాయిలు చెల్లించాల్సిన యజ మానుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ, వేలల్లో బకాయిపడిన వారి ఫ్లాట్లకు కరెంట్ కట్ చేస్తూ కమిటీ వేధిస్తోందని అన్నారు.

బీఆర్‌ఎస్ టికెట్ స్థానికులకే ఇవ్వాలి

గౌతంనగర్: మల్కాజిగిరి అసెంబ్లీ బీఆర్‌ఎస్ టికెట్‌ను స్థానికులకే ఇవ్వాలని మల్కాజిగిరికి చెం దిన బీఆర్‌ఎస్ శ్రేణులు, మాజీ కార్పొరేటర్లు, ఉద్య మకారులు అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి తాము పార్టీలో ఉంటూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేయడంతో పార్టీ శ్రేణులు అయోమ యానికి గురికావొద్దని బీఆర్‌ఎస్ మల్కాజిగిరి ఇన్‌చార్జి బద్దం పరుశురాంరెడ్డి ఆధ్వర్యంలో ఉద్య మకారుడు సయ్యద్ ఖలీల్ అధ్యక్షతన శనివారం మల్కాజిగిరిలోని లక్ష్మీసాయి గార్డెన్‌లో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున సమావేశమయ్యారు. ఈ సం దర్భంగా ఉద్యమకారులు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు వారి అభిప్రాయాలను తెలిపారు. మల్కాజిగిరిలో ఉండే స్థానికులకే టికెట్ కేటాయిం చాలని ముక్త కంఠంతో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బీఆర్‌ఎస్ నుంచి అల్వాల్‌కు చెందిన చిం తల కనకారెడ్డికి పార్టీ టికెట్ కేటాయిస్తే ఆయన గెలుపు కోసం సమష్టిగా కృషిచేసి గెలుపించుకున్నా మన్నారు. అనంతరం 2018లో మైనంపల్లి హన్మం తరావుకు పార్టీ అధిష్టానం టికెట్ ఇస్తే ఆయన గెలు పుకోసం కృషి చేశామన్నారు.

కష్టపడి భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం..

మైనంపల్లి హన్మంతరావు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేయడంతో స్థానికేతరులకు టికెట్ కేటాయిస్తారని వార్తలు వస్తున్నాయని, దాన్ని తాము ఖండిస్తున్నా మన్నారు. పార్టీని నమ్ముకొని మల్కాజిగిరిలో ఉం టున్న స్థానికులు ఎవరికైనా టికెట్ కేటాయిస్తే తామంతా కష్టపడి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలి పించుకుంటామని అన్నారు.



అవుషాపూర్‌లో వినాయక పూజల్లో అధికార భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీదేవి, సర్పంచ్ కావేరి



నాగారంలో మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి తదితరులు



నాగారం 7వ వార్డులో పూజలు నిర్వహిస్తున్న కౌన్సిలర్ సబితాఅంజనేయులుగౌడ్



నాగారం 7వ వార్డులో అన్నదానం



అత్వెల్లి చెరువు వద్ద వినాయకుడి నిమజ్జనంలో విద్యార్థులు